ప్రజాశక్తి

సోమవారం 15 ఏప్రిల్ 2024 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

శిబిరం వద్ద భారీ బందోబస్తు

దాడి ఘటనపై హత్యాయత్నం కేసు నమోదు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, వన్‌టౌన్, గన్నవరం : కష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి బస్సు యాత్ర రాత్రి బస శిబిరంలో సిఎం జగన్మోహనరెడ్డి ఆదివారం పూర్తిగా విశ్రాంతి తీసుకున్నారు. "మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా శనివారం రాత్రి ఆయన కేసరపల్లి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ శిబిరం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రులు జోగి రమేష్, విడుదల రజని, ఎంపిలు పి.మిధున్ రెడ్డి, అయోధ్యరామిరెడ్డి, గన్నవరం సిట్టింగ్ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీ మోహన్ తదితరులు శిబిరం వద్దకు వచ్చారు. ఐజి అశోక్ కుమార్‌తోపాటు కష్ణాజిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం భద్రతను పర్యవేక్షించారు. ఐజి, ఎస్‌పి, ఇద్దరు అడిషనల్ ఎస్‌పిలు, ఐదుగురు డిఎస్‌పిలు, 13 మంది సిఐలు, 21 మంది ఎస్‌ఐలు, 325 మంది సిబ్బంది (మిగతా 2లో)



కేసరపల్లి వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్‌పి



రాయి దాడి ఇక్కడి నుండే దాడి జరిగినట్లు భావిస్తున్న స్కూల్ భవనం వెలుపల, ఆవరణ, తరగతి గది

దుండగుల కోసం జల్లెడపడుతున్న పోలీసులు

తీవ్ర సంచలనం సృష్టించిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై దాడి ఘటనపై పోలీసులు విచారణను వేగవంతం చేశారు. సంఘటన జరిగిన ప్రాంతంలో జల్లెడపడుతున్నారు. ఘటనకు దారితీసిన పూర్తి స్థాయి సమాచారాన్ని ఇప్పటికే సేకరించి ఉన్నతాధికారులకు పంపినట్లు విశ్వసనీయ సమాచారం. సిఎం జగన్‌పై దాడి ఘటన జరిగినప్పటి నుండే సింగ్‌నగర్‌లోని వివేకానంద స్కూల్ ప్రాంగణంతోపాటు ఆ పరిసర ప్రాంతాలన్నింటినీ పోలీసు ప్రత్యేక దర్యాప్తు బృందాలు తమ అధీనంలోకి తీసుకొని (మిగతా 2లో)

సిఎంపై దాడి కేసులో పురోగతి


రౌడీషీటర్‌తో మరో ముగ్గురి పాత్ర ఉన్నట్లు అనుమానం

పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు వార్త మెయిన్‌లో

నేడు 'కృష్ణా'లో 'మేమంతా సిద్ధం' యాత్ర

గుడివాడలో బహిరంగ సభ

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేపట్టిన "మేమంతా సిద్ధం" బస్సు యాత్ర 15వ రోజు సోమవారం కృష్ణాజిల్లాలో కొనసాగుతుందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం... ఉదయం 8.30 గంటలకు గన్నవరం మండలం కేసరపల్లిలో ఏర్పాటు చేసిన బస శిబిరం వద్ద నుండి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది. గన్నవరం, ఆత్కూరు, వీరవల్లి క్రాస్, హనుమాన్‌జంక్షన్, పుట్టగుంట మీదుగా జొన్నపాడు వద్దకు సిఎం జగన్ చేరుకుని భోజన విరామం తీసుకుంటారు. ఈ యాత్రలో బస్సులో నుంచే జగన్ ప్రజలకు అభివాదం చేస్తారు. హనుమాన్ జంక్షన్లో బస్సు పైకి వచ్చి అభివాదం చేస్తారు. సిఎం జగన్‌పై రాయి దాడి జరిగిన నేపథ్యంలో పోలీసు బందోబస్తును పటిష్టం చేశారు. అక్కడ నుంచి ఆరుగొలను, జొన్నపాడు, జనార్ధనపురం మీదుగా మధ్యాహ్నం 3.30 గంటలకు గుడివాడ చేరుకుంటారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఖాళీ స్థలంలో జరిగే 'మేమంతా సిద్ధం' బహిరంగ సభ ప్రసంగిస్తారు. అనంతరం యాత్ర హనుమాన్ జంక్షన్ జాతీయ రహదారి, గుండుగొలను మీదుగా నారాయణపురం రాత్రి బస శిబిరానికి చేరుకుంటుంది.



వెలంపల్లిని పరామర్శిస్తున్న సజ్జల



సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో సిహెచ్.బాబూరావు తదితరులు

బిజెపి చర్యలతో ప్రమాదంలో రాజ్యాంగం

అంబేద్కర్ 133వ జయంతిలో వక్తలు

వార్తలు లోపలి పేజీల్లో



ముత్యాలంపాడులో



జగ్గయ్యపేటలో నిరసన తెలుపుతున్న ఉదయభాను తదితరులు

వార్తలు లోపలి పేజీల్లో

సిఎంపై దాడిపై వైసిపి నిరసనలు

అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ హర్షవర్ధన్

ప్రజాశక్తి-విజయవాడ : భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ భావజాలం, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ సెక్రెటరీ కె హర్షవర్ధన్ అన్నారు. స్థానిక లెనిన్ సెంటర్లోని డా. బి.ఆర్. అంబేద్కర్ డా. బాబు జగజీవన్ రామ్ భవన్లో ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి రాష్ట్ర స్థాయి మహెూత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంక్షేమ శాఖ కార్యదర్శి కె హర్షవర్ధన్, డైరెక్టర్ విజయ్ కష్ణన్, జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు, జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎండి ఎస్. చిన రాములు, లిడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ డోలాశంకర్ లు డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కె. హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, తత్వవేత్త, భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డా. బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదువుకొని ఆయన భావజాలాన్ని అర్థం చేసుకోవాలన్నారు.



జ్యోతి ప్రజ్వలన దృశ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కె.స్వరూపరాణి, చిత్రంలో వడ్డే, వి.శ్రీనివాసరావు, కళ్యాణ్ తదితరులు

ఉద్యమాలకు స్ఫూర్తి యార్లగడ్డ జోయ

పుస్తకావిష్కరణలో వడ్డే, వి.శ్రీనివాసరావు

వార్తలు లోపలి పేజీల్లో

రాజకీయాల్లో హింసకు రావుండకూడదు : ఎంపి మిధున్ రెడ్డి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి వద్ద బస చేసిన సిఎం జగన్మోహనరెడ్డిని పరామర్శించేందుకు ఆదివారం పలువురు నేతలు వచ్చారు. అక్కడికి వచ్చిన ఎంపీ మిధున్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో హింసకు తావుండకూడదన్నారు. సిఎం జగన్‌పై ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగిందని అభిప్రాయం పడ్డారు. పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారని తెలిపారు. నిందితులను పట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ ఐదేళ్లుగా టిడిపి కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని వివరించారు. దాడులకు పాల్పడటం తప్పని చెప్పలేదన్నాడు. సిఎంపై దాడి జరిగినా వారిద్దరూ ఖండించలేదన్నారు.

కుట్రతోనే సిఎం జగన్‌పై దాడి : ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

ముఖ్యమంత్రి జగన్ యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే దాడికి పాల్పడ్డారని ఎంపీ అయోధ్యరామిరెడ్డి అన్నారు. ప్రజలకు మేలు చేస్తామని చెప్పి ఓట్లు అడగడానికి వెళ్లాలని, కానీ ఇలా దాడులు చేయకూడదని అన్నారు. కావాలనే దాడి చేసుకున్నారని టిడిపి నేతలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవంలేదన్నారు.

సిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుకు పలువురు పోలీసు ఉన్నతాధికారులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఇన్ చార్జ్ అడ్మిన్ డి.సి.పి. కష్ణమూర్తి నాయుడు , ఎస్.బి. ఏ.డి.సి.పి టి.కనకరాజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.బి.ఏ.డి.సి.పి. కె.ఆర్.ప్రసాద్, సి.ఎస్.బి.ఏ.సి.పి., బి.పార్థసారథి, ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ ప్రక్రియలో పీవో, ఏపీవోల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారులు (పీవో), సహాయ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో) పాత్ర కీలకమని.. అన్ని అంశాలపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకొని నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. ఆదివారం విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమం జరిగింది. అదే విధంగా లయోలా కళాశాలలో విజయవాడ తూర్పు నియోజకవర్గానికి సంబంధించి పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్ఎంటీ) ద్వారా జరుగుతున్న రెండో రోజు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ డిల్లీరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్, వీడియోల ప్రదర్శన ద్వారా వివిధ అంశాలపై ట్రైనర్లు శిక్షణ ఇవ్వగా.. ఆయా అంశాలపై పీవోలు, ఏపీవోల అవగాహన స్థాయిని కలెక్టర్ డిల్లీరావు పరీక్షించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యేందుకు అవకాశముంది? వాటిని అప్పటికప్పుడు ఎలా అధిగమించాలనే దానిపై మార్గనిర్దేశం చేశారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్‌ల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను క్షుణ్నంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నిర్వర్తించాల్సిన విధుల గురించి క్రమశిక్షణతో తెలుసుకొని.. ఆత్మవిశ్వాసంతో పోలింగ్ ప్రక్రియకు సిద్ధమవాలన్నారు. చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా పరిజ్ఞానాన్ని ప్రాక్టికల్ అప్రోచ్‌తో పెంపొందించుకోవాలన్నారు. మాక్ పోల్ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ సెటప్, ఈవీఎం–వీవీప్యాట్, మార్క్‌డ్ కాపీ, టెండర్డ్ ఓట్, ఛాలెంజ్డ్ ఓట్, పీవో డెయిరీ, పీవో రిపోర్ట్ తదితరాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పీవో, ఏపీవోలు నిర్వహించాల్సిన వివిధ ఫారాలు, రిజిస్టర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల విధులను విజయవంతంగా పూర్తిచేసేందుకు అవసరమైన అవగాహన పెంపొందించుకునేందుకు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు సూచించారు. కార్యక్రమంలో విజయవాడ మునిసిపల్ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్‌వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్‌డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆర్‌వో బీహెచ్ భవానీ శంకర్ పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు కలెక్టర్, జెసి, విఎంసి కమిషనర్ నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : రాజ్యాంగ నిర్మాణంలో భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ పాత్ర మరువరానిదని జిల్లా కలెక్టర్ఎస్ ఢిల్లీ రావు అన్నారు.స్థానిక స్వరాజ్ మైదాన్ లోని 125 అడుగుల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ప్రాంగణంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుట్కర్ లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ గొప్ప దేశభక్తి,మానవతా విలువలు కలిగిన డా.బి.ఆర్.అంబేద్కర్ గొప్ప దార్శనికుడు అని పేర్కొన్నారు. వారిఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన స్ఫూర్తిని ఆధారంగా చేసుకొని ప్రతి ఒక్కరు విద్యావంతులై అభివద్ధి చెందాలన్నారు.జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ భావజాలాన్ని పుణికిపుచ్చుకోవాలన్నారు.



మొదటి పేజీ తరువాయి)

శిబిరం వద్ద భారీ బందోబస్తు

సిఎం శిబిరం వద్ద బందోబస్తులో ఉన్నారు. పార్టీ నేతలెవరినీ శిబిరంలోకి పంపలేదు. మీడియా వారినీ అనుమతించలేదు.

ఆరు టాస్క్‌ఫోర్స్ బృందాలతో గాలింపు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనపై కేసు నమోదైంది. మాజీ మంత్రి, సిట్టింగ్ ఎంఎల్‌ఎ, వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు ఈ ఘటనపై అజిత్‌సింగ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఐపిసి సెక్షన్ 307 కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ దాడి ఘటనలో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే ఘటనాస్థలంలో పోలీసులు ఆధారాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎసిపి స్థాయి అధికారుల నేతృత్వంలో 20 మందితో కూడిన ఆరు టాస్క్‌ఫోర్స్ బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నాయి. క్లూస్ టీమ్, సిసి పుటేజి ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు. దాడి జరిగిన ప్రాంతంలో పోలీసులు ఆధారాల సేకరణకు జల్లెడపడుతున్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా శనివారం రాత్రి 8.10 గంటలకు సిఎం వైఎస్ జగన్ విజయవాడ సింగ్‌నగర్ డాబా కొట్ల సెంటర్‌కు చేరుకోగానే ఆయనపై రాయితో దాడి జరిగిన విషయం తెలిసిందే.

అన్ని కోణాల్లో దర్యాప్తు : సిపి కాంతి రాణా టాటా

దాడి ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా తెలిపారు. దాడి జరిగిన ప్రదేశాన్ని, అక్కడ ఉన్న పాఠశాల భవనం, పరిసర ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. బస్సు యాత్ర సమయంలో కరెంట్ వైర్లు తగులుతాయనే ఉద్దేశంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారని తెలిపారు. దీంతో చీకటిగా ఉన్న పరిస్థితిని ఆసరాగా చేసుకుని దుండగులు దాడికి పాల్పడినట్లు భావిస్తున్నామని తెలిపారు. ఆ ప్రాంతంలో సిసి కెమెరాలను పరిశీలిస్తున్నామని, అనుమానితుల కదలికలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బందాలను నియమించామని, త్వరలోనే వారిని గుర్తించి అరెస్టు చేస్తామని తెలిపారు.

వెలంపల్లికి డిప్యూటీ సిఎం నారాయణస్వామి, సజ్జల పరామర్శ

దాడిలో సిఎంతోపాటు గాయపడిన మాజీ మంత్రి వెలంపల్లిని విజయవాడ వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని ఆయన స్వగృహంలో ఆదివారం ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, ఎంపి కేశినేని నాని, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకష్ణారెడ్డి తదితరులు పరామర్శించారు. ఇంకా ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఎంఎల్‌సి లేళ్ల అప్పిరెడ్డి, వైసిపి పశ్చిమ అభ్యర్థి అసిఫ్ తదితరులు కూడా ఆయనను పరామర్శించారు.

దుండగుల కోసం జల్లెడపడుతున్న పోలీసులు

అణుఅణువునా పరిశీలిస్తున్నాయి. రాళ్ల దాడిలో సిఎం జగన్‌తోపాటు మాజీ మంత్రి వెలంపల్లికి కూడా గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు. నిందితులు ఎక్కడి నుండి రాయి విసిరారనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. స్కూల్ వాచ్‌మన్ నుంచి పోలీసులు పలు విషయాలను ఆరా తీస్తున్నారు. స్కూల్‌లో అమర్చిన సిసి కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో తెలియడంలేదు. స్కూల్ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని, అనుమానస్పదంగా సంచరిస్తున్న వారిని, టీ స్టాల్, ఇతర షాపుల యజమానుల నుంచి ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. భద్రతాపరమైన చర్యల్లో ఏమైనా లోపాలున్నాయా అనే కోణం నుంచి కూడా పోలీసులు విచారిస్తున్నారు. స్కూల్ కిటికీలో నుండి రాయి విసరడానికి వీలుకాదని, ఎయిర్‌గన్ లేదా క్యాట్‌బాల్ వినియోగించి ఉంటారని అనుమానిస్తున్నారు. కింది నుండి కూడా రాయి విసిరే అవకాశం ఉందని భావిస్తున్నారు. సిఎం బస్సు యాత్ర నేపథ్యంలో అడ్డుగా ఉన్న చెట్లను నరికారు. విద్యుత్, టెలిఫోన్ తీగలను తాత్కాలికంగా తొలగించారు. దీంతో పలుచోట్ల విద్యుత్ సరఫరా లేదు. ఇదే అదనుగా దుండగులు ఉపయోగించుకున్నట్లు భావిస్తున్నారు. ఏది ఏమైనా త్వరలోనే దుండగల ఆచూకీ కనుగొనే దిశగా పోలీసు బృందాలు విచారణ జరుపుతున్నాయి.


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ బాలాజీ


గుడివాడలో...


బంటుమిల్లిలో...

అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

జయంతి సభల్లో వక్తలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్త, ఆర్థికవేత్త అని కొనియాడారు. ఒక వ్యక్తి అన్ని రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరుకోవడం మామూలు విషయం కాదని, అలాంటి అరుదైన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. దేశ స్వాతంత్రం వచ్చాక 1950 నుంచి ఇప్పటివరకు ప్రపంచంలో భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఘనతకెక్కిందని, అందుకు కారణం అంబేద్కర్ ఎంతో ముందుచూపుతో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారతాధికారి షాహిద్ బాబు, జిల్లా వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గాకిషోర్ తదితరులు పాల్గొన్నారు. బందరు లక్ష్మీ టాకీస్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, ఎంపి వల్లభనేని బాలశౌరి, కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి టాకీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మద్దాల కృష్ణకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోడూరు బుల్లయ్య, కొండ్రు రాజు, కోసనం క్రాంతి కుమార్, జిల్లా ట్రెజరర్ దాసి జయప్రకాష్, ఎపి.ట్రేజరీస్ సర్వీసెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగుల శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం జడ్పీ బాలుర హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవిఆర్ కిషోర్, ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు పాల్గొన్నారు. చిన్న ఆవుటపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి గన్నవరం నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు నివాళులర్పించారు. చిక్కవరంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ అన్నే లక్ష్మణరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **బంటుమిల్లి:** కొమ్మారెడ్డి స్కూల్లో పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కన్వీనర్ పరిచేరి ధనశ్రీ, మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ గోష్, వంగల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు నాగరాజు, గౌరిశెట్టి నాగేశ్వరావు పాల్గొన్నారు. **చల్లపల్లి:** గంగులవారిపాలెం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జగ్గారపు బాబురావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చల్లపల్లి పంచాయతీ బోర్డు పాలకవర్గ సభ్యులు మీర్ రిజ్వాన్ గారి ఆధ్వర్యంలో చల్లపల్లి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **కంకిపాడు:** గొడవర్రులో మాదిగల సంఘం ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంట్రప్రగడ మరియదాసు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో మండల జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెయ్యల సురేష్‌బాబు, పులి వెంకటరత్నం, పాగోలు సునీల్ పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో బండి రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో జరిగిన కార్యక్రమంలో మచిలీపట్నం కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్, నల్లబోలు కుమారి పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **గూడూరు:** పెడన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ గూడూరు, ఆకుమర్రు, మల్లవోలు, పోలవరం, ఐదుగుళ్లపల్లి, రామన్నపేట, రాయవరం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **పెదపారుపూడి :** గురువిందగుంటలో కాంగ్రెస్ పార్టీ పామర్రు నియోజకవర్గ అభ్యర్థి డివై దాస్, వెంట్రప్రగడ గ్రామంలో సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, వానిపురంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి వర్ల కుమార్‌రాజా అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **పెడన:** బస్టాండ్ వద్ద


బందరులో...


చిక్కవరంలో...

ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ ఛైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. **గుడివాడ :** గౌరీశంకరపురంలోని డా॥బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు అధ్యక్షతన జరిగిన సభలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడారు. స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావ పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో మెండా చంద్రపాల్, గొర్ల శ్రీను అంబేద్కర్‌కు నివాళులర్పించారు. స్థానిక అన్నే పుష్పలేలావతి, అన్నేనరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరాడేవి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. **పమిడిముక్కల:** ఎండిఒ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కొడమంచిలి మహేష్, గంజల సీతారామయ్య, కంభం రాంబాబు పాల్గొన్నారు. **మోపిదేవి:** కొక్కిలిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ దిడ్ల జానకీ రాంబాబు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **అవనిగడ్డ:** వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ గోరుముచ్చు ఉమా, మాజీ సర్పంచ్ నలుకుర్తి పద్మిరాజు పూలమాలలు వేశారు. సీతాలంక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దిడ్ల వీర రాఘవులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటాన్ని న్యాయవాది కర్ర సుధాకర్ బహూకరించగా జూనియర్ న్యాయమూర్తి లంకె గోపీనాథ్ చిత్రపటాన్ని ఆవిష్కరించి అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పెదపారుపూడి

వెంట్రప్రగడ పంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేందాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, కృష్ణాజిల్లా ఎస్‌సి, ఎస్ టి రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు చాట్ల అజయ్‌కుమార్, పంచాయతీ ఈవో సక్కుర్తి నరేష్, మండల ఈవోపీఆర్డి వంగ వంశీ ప్రారంభించారు.

పెడనలో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి-పెడన: పెడన, బల్లిపర్రు, మడక, నందమూరు, ముంజలూరు గ్రామాల్లో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అలాగే చేపల, రొయ్యల చెరువుల తవ్వకాలూ కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని బల్లిపర్రు, మడక గ్రామాల సరిహద్దుల్లో చేపల చెరువులు అక్రమంగా తవ్వేస్తున్నారు. అంతేకాకుండా తోటమూల, కట్లపల్లి, తెలుగు పాలెం, సింగరాయపాలెం గ్రామాల్లో మట్టి దందా రాత్రి వేళల యథేచ్ఛగా సాగుతుంది. అయితే వీటిని నియంత్రించాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటు పడి పట్టించుకోవడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సిఎం జగన్ బస్సుయాత్ర నేపథ్యంలోనూ చెరువుల అక్రమ తవ్వకాలు నిలుపుదల చేయకపోవడం గమనార్హం. దీనికి మండలంలోని ద్వితీయ శ్రేణి నాయకులు చక్రం తిప్పుతున్నారు. వినకపోతే మున్ముందు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరిస్తున్నారు. దీంతో చేసేది లేక ఆయా శాఖల అధికారులు, సిబ్బంది నిమ్మకుండి పోయినట్లు



తెలుస్తోంది. దీనిపై మడక విఆర్ఒ స్టాలిన్‌ను వివరణ కోరగా ప్రొక్లెయినర్‌తో చెరువులు తవ్వుతున్న మాట వాస్తవమేనని అన్నారు. అయితే గత నాలుగేళ్ల క్రితం ఎన్‌ఆర్ఇజిఎస్ కింద చెరువులను తవ్వారని, ఇప్పుడు ఆ గట్లను ప్రొక్లెయినర్‌తో మరమ్మతులు చేస్తున్నారని తెలిపారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-చల్లపల్లి: ఇంటర్ ఫలితాలలో చల్లపల్లి విజయ జూనియర్ కళాశాల విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివ ప్రసాద్ అన్నారు. ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థి కొడాలి తేజస్వి వెయ్యికి 989 మార్కులు సాధించి, ఫస్ట్ ఇయర్ ఫలితాలలో భాసా జోత్స్నా 470కి 464 మార్కులు, సిఈసి ఫస్ట్ ఇయర్ ఫలితాలలో వంగర పావని 500కు 479 మార్కులు సాధించిం కాలేజీ టాపర్లుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీమ్, శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

125 మందికి మధుమేహ పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనం నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహవ్యాధి శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో 125 మందికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రజని ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, వైపిసి ప్రసాద్, సింగంశెట్టి ఆదినారాయణ, ఫణి గోపాల్, మూల్పూరి సుధాకర్, రాజా పాల్గొన్నారు.

చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-గన్నవరం: సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేసిన సంఘటనకు నిరసనగా ఆదివారం గన్నవరం వైసీపీ కార్యాలయం వద్ద చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. దీనికి గన్నవరం ఎస్ఐ కనకదుర్గ అడ్డుపడటంతో వైసీపీ నాయకులు ఆమెను



పక్కకు నెట్టేసి బొమ్మకు నిప్పు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎలిజబెత్ రాణి, మేచినేని బాబు, నీలం ప్రవీణ్ కుమార్, జలసూత్రం రామ్మోహన్‌రావు, దీపు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ తీసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సాధారణ ఎన్నికల నేపథ్యంలో విధులు కేటాయించబడ్డ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు సోమవారం సాయంత్రం ఆరు గంటల కల్లా తమ దరఖాస్తులను మచిలీపట్నం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బందరు రెవెన్యు డివిజనల్ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆర్‌డిఒ ఎం.వాణి తెలిపారు. ఇందుకోసం కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. **గన్నవరం:** ఎన్నికల విధులు నిర్వరించే పిఒ, ఎపిఒ, ఓపిఓలు పోస్టల్ బ్యాలెట్ కొరకు తమ వివరాలు నింపిన ఫారం-12 తో పాటు ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ పొందటానికి ఓటర్ కార్డు జిరాక్సు కాపీ, రెండు ఫొటోలను జత చేసి మండల తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తాసిహల్దార్ పవన్‌కుమార్ తెలిపారు. ఈ ఫారాలను 15వ తేదీ సాయంత్రంలోగా అందచేయాలన్నారు. ప్రతిఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.


అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : అగ్నిప్రమాదాల తీవ్రత తగ్గించడానికి అగ్ని భద్రతా పరికరాల నిర్వహణ కీలకమని అసిసెంట్ ఫైర్ డిస్టిక్ అధికారి జె.అంజనేయులు అన్నారు. స్థానిక గుడివాడ రైల్వే స్టేషన్ రోడ్డులోని అగ్నిమాపక సేవల శాఖ కార్యాలయంలో రాష్ట్ర విపత్తు స్పందన,



అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20వ తేది వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు ప్రారంభించి అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. అగ్నిమాపక సిబ్బంది వివిధ విపత్కర పరిస్థితులలో వినియోగించే పరికరాలను సంపత్ కుమార్ పరిశీలించారు. విపత్కర పరిస్థితులలో తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
సోమవారం
15 ఏప్రిల్ 2024





500 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ పరిధిలోని గూడవల్లి ఎలక్షన్ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం భారీగా గంజాయి తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. వైజాగ్ నుంచి చెన్నైకి వెళ్తున్న వెహికల్ తనిఖీల్లో టిఎస్ 47బియు 798 ఐషర్ వెహికిల్‌లో దాదాపు 500 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ను ప్రశ్నించారు. లక్షల విలువైన గంజాయి పట్టుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ దాడిలో ఎస్ఐ సతీష్, వీఆర్వో పి.శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

125 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎన్నికల నేపథ్యంలో శని, ఆదివారాల్లో జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో పట్టణంలోని సత్యనారాయణపురం, చెరువు బజార్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్రం నుండి 2 ద్విచక్ర వాహనాల్లో 125 మద్యం సీసాలు తరలిస్తున్న జగ్గయ్యపేటకు చెందిన సయ్యద్ కరిముల్ల, వేముల మహేష్ అనే వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి తెలంగాణా రాష్ట్రం నుండి తరలిస్తున్న 125 మద్యం సీసాలను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి, ఎస్.ఐ. జి.సునీల్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం



ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డలో టిడిపి కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు ప్రారంభించారు. ఆదివారం పంచాయతీ కార్యాలయం పక్కన గతంలో అంబటి బ్రాహ్మణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్, కొల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'టిడిపిలోనే బిసిలకు గుర్తింపు'


ప్రజాశక్తి-మైలవరం : టిడిపితోనే బీసీలకు గుర్తింపు లభిస్తుందని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. విజయవాడరోడ్ లోని డిగ్రీ కళాశాల సమీపంలో ఆదివారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు మైలవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గద్దె రామ్మోహన్, నెట్టెం రఘురాం, తదితరులు పాల్గొన్నారు.



చరిత్ర సృష్టించిన తండ్రీ కొడుకులు

తిరువూరుకు ఓ ప్రత్యేకత ఇదే...

ప్రజాశక్తి-తిరువూరు: 1952లో ఏర్పడిన తిరువూరు నియోజకవర్గానికి తండ్రీ కొడుకులు తలపడిన చరిత్ర ఉంది. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించిన అనంతరం 1952లో జరిగిన మొట్టమొదటి శాసనసభ ఎన్నికలలో ఈ నియోజకవర్గం నుండి పోటీచేసిన అభ్యర్థులు తండ్రీ కొడుకులు కావడంతో రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత సంతరించుకొంది. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పేట రామారావు, కాంగ్రెస్ పార్టీ నుండి పోటిచేసిన ఆయన తండ్రి పేట బాపయ్యతో తొలిసారిగా తలపడ్డారు. ఆ ఎన్నికలలో రామారావు సంచలన విజయం సాధించారు. ఈఇద్దరూ జాతీయోద్యమంలో పాల్గొన్నవారే. 1955లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అదే సంవత్సరంలో జరిగిన ద్వితీయ ఎన్నికలలో తిరిగి తండ్రీ కొడుకులు పోటీచేయగా ఈసారీ తండ్రి చేతిలో తనయుడు ఓటమిచెందారు. 1962లో జరిగిన మూడో సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పేట బాపయ్య, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా సుంకర వీరభద్రరావు పోటీపడగా బాపయ్య గెలుపొందారు. రిజర్వుడు నియోజకవర్గాల కేటాయింపులో భాగంగా 1967లో తిరువూరు నియోజకవర్గం ఎస్‌సిలకు రిజర్వు చేయడంతో జనరల్ అభ్యర్థులకు అవకాశం లేకుండాపోయింది. 1945, 1946, 1947 సంవత్సరాలలో అప్పటి తిరువూరు తాలూకాలో నిరంకుశ జమీందార్లుకు, మొఖాసాదార్లకు వ్యతిరేకంగా రైతు, కూలీ పోరాటాలను నిర్వహించి బంజర భూములు, ఫారెస్టు, సాముదాయక భూముల ఆక్రమణలకు పేట రామారావు నేతృత్వం వహించారు. ప్రజలను రాక్షసుల్లా పీడిస్తున్న చిత్తపూరు, కొండపర్వ, కొండూరు, ఊటుకూరు, జమీందారుల ఆగడాలను అరికట్టడానికి ప్రజలను చైతన్యపరిచి అనేక పోరాటాలు నడిపారు. కానీ ఇప్పుడా పరిస్థితులులేవు. తన కుమారుడుకో, కోడలకో, కూతురుకో, అల్లుడుకో, తమ్ముడుకో సీటు ఇవ్వాలని, లేదంటే మరో పార్టీలో చేరి సీటు సంపాదించుకుంటూ రాజకీయాలను వ్యాపారంగా మార్చుతున్న రోజులివి. గెలిచిన తర్వాత ఆపార్టీ నుండి మరోపార్టీలోకి వెళుతూ ప్రజాస్వామ్యాన్ని మంటగలిగే నీచరాజకీయాలలు నడుస్తున్నాయి. కానీ నీతికీ, నిజాయితీకి కట్టుబడి, నమ్మిన సిద్ధంతాంకోసం ప్రజాసేవకే అంకితమైన ఆనాటి తండ్రీ కొడుకుల స్ఫూర్తిని ఒకసారి తలుచుకుంటే ఆశ్చర్యం కలగకమానదు.


పెట్టా బాపయ్య


పెట్టా రామారావు

పదేళ్లలో నగరాభివృద్ధి శూన్యం


ఇండియా వేదిక 'సెంట్రల్' అభ్యర్థి బాబూరావు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

గత పదేళ్ల టిడిపి, వైసిపి పాలనలో నగరాభివృద్ధి శూన్యమని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎంసెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు విమర్శించారు. కమ్యూనిస్టుల హయాంలోనే విజయవాడ అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 58వ డివిజన్ కనకదుర్గ నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, ఇందిరానాయక్ నగర్ తదితర ప్రాంతాల్లో బాబూరావు పర్యటించారు. ఈ సందర్భంగా సింగనగర్ ప్రాంత అభివృద్ధికి కమ్యూనిస్టులు చేసిన కృషిని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరావతిని, విజయవాడ ప్రాంత అభివృద్ధిని వైసిపి ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. గత ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైసిపి నగరానికి, ప్రజలకు ఏం చేసిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని అమరావతిని, విజయవాడ ప్రాంత అభివృద్ధిని దెబ్బతీసిన వైసిపి ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. అమరావతి నుండి విశాఖకు మకాం మారుస్తామని చెప్పిన నేతలు విజయవాడ పట్ల చిన్నచూపు ఎందుకో సమాధానం చెప్పాలన్నారు. జగనన్న ఇళ్లు ఎందుకు నిర్మించలేదని, టిట్కో ఇళ్లు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. విజయవాడ నగరపాలక సంస్థకు నిధులు పెండింగ్‌లో పెట్టారన్నారు. అజిత్ సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్ ఏమైందని, గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయలేదని, నీటి మీటర్లు ఎందుకు పెడుతున్నారని, చెత్త పన్ను, విద్యుత్ ఇంటి పన్నుల భారాలు ప్రజలపై మోపడం, సింగనగర్ డిస్నీల్యాండ్‌లో కబేళా వద్దని ప్రజలు మొత్తుకుంటున్నా ఎందుకు స్పందించడం లేదని, పేదలకు డిస్నీల్యాండ్ స్థలంలో ఇళ్లస్థలాలుగా ఎందుకు కేటాయించడంలేదని ప్రశ్నించారు. ఇటువంటి అనేక ప్రశ్నలపై స్పందించకుండా బల ప్రదర్శన చేసుకుంటే ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వ పెద్దల ఎన్నికల ప్రచారంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి ప్రజలను ఇబ్బందుల పాలు చేయడం తగదన్నారు. ఎక్కడికక్కడ విచక్షణ రహితంగా చెట్లను నరికి వేయటం మరింత బాధాకరమన్నారు. వీటికి అధికార యంత్రాంగం కూడా బాధ్యత వహించాలన్నారు. వామపక్షాల పాలనలోనే విజయవాడ నగరం అభివృద్ధి చెందిందన్నారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయన్నారు. అజిత్ సింగ్‌నగర్ పాయకాపురంలో 40 వేల మందికి ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, నగరాభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని కోరారు. అజిత్ సింగ్‌నగర్‌లో ముఖ్యమంత్రిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని, దీనిపై పూర్తి విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.రమణారావు, కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, ఝాన్సీ, పీర్‌సాహెబ్ సోమేశ్వరరావు, నిజాముద్దీన్, విజయ, దేవిమూర్తి, రాంబాబు, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బాబూరావుకు మద్దతు తెలుపుతున్న ప్రజలు

గ్లోబల్‌కు చిరునామా గన్నవరం



ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం అంటే చటుక్కున్న గుర్తుకొచ్చే నేత... కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య. గ్లోబల్ అడ్రస్‌కు ఆయన ప్రతీక. ఆయన దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపిఎం తొలి ప్రధాన కార్యదర్శి కూడా. రాజ్యసభలో తొలి ప్రతిపక్ష నేతగా ఆయన ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సర్వేపల్లి రాధాకృష్ణన్, న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ (రాజ్యాంగ నిర్మాత), వంటి మహామహుల ముందు పనిచేసిన నేత. అలాంటి నేత అనంతర కాలంలో (1955లో) గన్నవరం నియోజకవర్గాన్ని ఎంచుకొని అసెంబ్లీకి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత ఆయన 1962, 1978ల్లో కూడా విజయం సాధించారు. రెండుసార్లు ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగానూ, ఒకసారి సిపిఎం శాసనసభా పక్ష నేతగానూ పనిచేశారు. దీంతో ఆయన గ్లోబల్‌కు చిరునామాగా మారారు. అందువల్లనే గన్నవరం అంటే పుచ్చలపల్లి సుందరయ్య చటుక్కున గుర్తుకొస్తారు. ప్రస్తుతం ఇక్కడ నుంచి పోటీ చేసే పాలక, ప్రధాన ప్రతిపక్షాల వారెవరైనా సుందరయ్య పేరును స్మరించి ఆయన ఆశయాలు కొనసాగిస్తామని, నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని వాగ్దానం చేస్తూ తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తుంటారు. సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తామని కమ్యూనిస్టేతర అభ్యర్థులు చెప్పేదాంట్లో వాస్తవం ఇసుమంతయినా లేకపోయినా.. సుందరయ్య గొప్పదనాన్ని ఈ విధంగా చెప్పకోవచ్చు. అలాంటి ఈ నియోజకవర్గంలో 1994 నుంచి క్రమంగా ధన రాజకీయాలు మొదలయ్యాయి. కోటీశ్వరులు, శతకోటీశ్వరులు అభ్యర్థులుగా మారారు. ఓటర్లకు డబ్బుల పంపిణీ కనీవినీ ఎరుగని స్థాయికి చేరింది. దీంతో రాజకీయ బలాబలాల్లో మార్పు వచ్చింది.

నియోజకవర్గ చరిత్ర ఇదీ !

గన్నవరం నియోజకవర్గం 1955లో ఏర్పడింది. 1955, 1962, 1978 ఎన్నికల్లో పుచ్చలపల్లి సుందరయ్య గెలుపొందారు. అప్పటి నుంచి ఒక ఉప ఎన్నిక సహా 14సార్లు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 4, టిడిపి 5, కమ్యూనిస్టులు 3, ఇండిపెండెంట్లు 2 సార్లు గెలుపొందారు. కమ్యూనిస్టులు గెలుపొందిన మూడుసార్లూ విజయం సాధించిన నేత పుచ్చలపల్లి సుందరయ్యే. ఈ నియోజవర్గం నుంచి మూడుసార్లు ఎన్నికైన ఏకైక నేత ఇప్పటికీ సుందరయ్యే. ఇప్పటికీ ఆ రికార్డును ఎవరూ అధిగమించలేదు. ముసునూరు రత్నబోస్ రెండుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయన ఒకసారి

సుందరయ్య పేరు సుశ్శాశ్వతం

టిడిపి, మరోసారి కాంగ్రెస్ పక్షాన గెలిచారు. 1967లో ఎన్నికైన వెలివెల సీతారామయ్య (కాంగ్రెస్) ఆకస్మిక మరణంతో 1968లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ దిగ్గజం కాకాని వెంకటరత్నం ఎన్నికయ్యారు. 1972లో కాంగ్రెస్ పక్షాన టిఎస్.ఆనందబాయి... సిపిఎం అభ్యర్థి అట్లూరి శ్రీమన్నారాయణపై అతి స్వల మెజారిటీతో అంటే కేవలం 351 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో సిపిఎం నుండి పుచ్చపల్లి సుందరయ్య పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచారు. 1983లో టిడిపి ఆవిర్భావం జరిగింది. అప్పుడు ముసునూరు రత్నబోస్ టిడిపి నుంచి పోటీ చేసి గెలిచారు. 1985లో జరిగిన మధ్యతర ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి మూల్పూరు బాలకృష్ణారావు విజయం సాధించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీలో దిగిన ముసునూరు రత్నబోస్ గెలుపొందారు. 1994లో తెలుగుదేశం పార్టీ టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్‌గా గద్దె రామ్మోనరావు పోటీచేసి గెలిచారు. ఆ తర్వాత ఆయన టిడిపిలో చేరారు. 1999లో టిడిపి అభ్యర్థి డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోడంతో ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఊహించని రీతిలో గెలుపొందారు. 2009 జరిగిన ఎన్నికల్లో మళ్లీ టిడిపి నుండి డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో టిడిపి పక్షాన డాక్టర్ వంశీమోహన్ పోటీ చేసి విజయం సాధించారు.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	సమీప ప్రత్యర్థి
1955	పుచ్చలపల్లి సుందరయ్య (సిపిఐ)	వెలివెల సీతారామయ్య (కాంగ్రెస్)
1962	పుచ్చలపల్లి సుందరయ్య (సిపిఐ)	కెఎస్ ప్రకాశరావు (కాంగ్రెస్)
1967	వెలివెల సీతారామయ్య (కాంగ్రెస్)	మానికొండ సూర్యావతి (సిపిఎం)
1968	(ఉప) కాకాని వెంకటరత్నం (కాంగ్రెస్)	అట్లూరి శ్రీమన్నారాయణ (సిపిఎం)
1972	టి.సరోజనీ ఆనందబాయి (కాంగ్రెస్)	అట్లూరి శ్రీమన్నారాయణ (సిపిఎం)
1978	పుచ్చలపల్లి సుందరయ్య (సిపిఎం)	లంకా వెంకటేశ్వరరావు (కాంగ్రెస్-ఆర్)
1983	ముసునూరు రత్నబోస్ (టిడిపి)	కొమ్మినేని శేషగిరిరావు (కాంగ్రెస్)
1985	మూల్పూరు బాలకృష్ణారావు (టిడిపి)	కెపి రెడ్డియ్య (కాంగ్రెస్)
1989	ముసునూరు రత్నబోస్ (కాంగ్రెస్)	మూల్పూరు బాలకృష్ణారావు (టిడిపి)
1994	గద్దె రామ్మోహనరావు (ఇండి)	దాసరి బాలవర్ధనరావు (టిడిపి)
1999	దాసరి బాలవర్ధనరావు (టిడిపి)	ముద్దరబోయిన వెంకటేశ్వరావు (కాంగ్రెస్)
2004	ముద్దరబోయినవెంకటేశ్వరావు (ఇండి)	దాసరి బాలవర్ధనరావు (టిడిపి)
2009	దాసరి బాలవర్ధనరావు (టిడిపి)	ముద్దరబోయిన వెంకటేశ్వరావు (కాంగ్రెస్)
2014	డాక్టర్ వల్లభనేని వంశీ (టిడిపి)	డాక్టర్ దుట్టా రామచంద్రరావు (వైసిపి)
2019	డాక్టర్ వల్లభనేని వంశీ (టిడిపి)	యార్లగడ్డ వెంకట్రావు (వైసిపి)

ఒక్కొక్కరిదీ ఒక్కో ముద్ర

గన్నవరం నియోజకవర్గంలో ఓటర్ల తీర్పు చాలా చైతన్యవంతంగా ఉంటుంది. పార్టీని చూసి కాకుండా వ్యక్తి పనితనం చూసి ఎంఎల్‌ఎలను ఎన్నుకుంటున్నారు. దీంతో ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా పనులు చేయడానికి పోటీ పడుతుంటారు. గన్నవరం అనగానే కమ్యునిస్టుల నియోజకవర్గమనే పేరుంది. 1955 నుండి పుచ్చలపల్లి సుందరయ్య ఉమ్మడి కమ్యునిస్టు పార్టీ నుండి రెండుసార్లు, సిపిఎం నుండి ఒకసారి ఎంఎల్‌ఏగా గెలుపొందారు. ప్రధానమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ద్వారా తనదైన ముద్ర వేశారు. ఏలూరు కాల్వ పూడిక తీయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని పెద్దలు చెబుతారు. ముఖ్యంగా గ్రామాల్లోని లింకు రోడ్ల అభివృద్ధి ఆయన చలువే అని చెప్పాలి. డ్రైనేజీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నపుడు డ్రైనేజీ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించారు. అలాగే వెలివెల సీతారామయ్య తనదైన రీతిలో పనులు చేపట్టారు. సొంత భూములను ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు దానం చేశారు. కాకాని వెంకటరత్నం క్యాబినెట్‌లో పదవి పొందడం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆనందబాయి ఎస్‌సి కాలనీల్లో ఇళ్లు మంజూరు చేయించి గూడు కల్పించారు. ముసునూరు రత్నబోస్ రక్షిత మంచినీటి ట్యాంకులు కట్టించడంలో శ్రద్ధ వహించారు. మూల్పూరు బాలకృష్ణారావు కాలంలో రోడ్లు, రవాణా సదుపాయాలపై దృష్టి పెట్టారు. గద్దె రామమోహనరావు కూడా రోడ్లు, ఇళ్ల నిర్మాణంతో గుర్తింపు పొందారు. ఆతర్వాత వచ్చిన దాసరి వెంకట బాలవర్ధనరావు హయాంలో వెటర్నరీ కళాశాల, పిన్నమనేని మెడికల్ కాలేజ్, అనేక విద్యా సంస్థలు వచ్చాయి. అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేయించగలిగారు. సాంఘిక సంక్షేమానికి కృషి చేశారు. అవినీతి రహితంగా పాలన అందించారు. గత రెండు దఫాలుగా టిడిపి నుండి గెలుపొందిన సిట్టింగ్ ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్ పలు అభివృద్ధి పనులు చేపట్టారు.

ఎవరెవరు ఎప్పుడెప్పుడు గెలిచారు..

స్వాతంత్ర్యానంతరం మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా 1947లో కాంగ్రెస్ పార్టీ నుండి నూకల వీర రాఘవయ్య ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. ఆతర్వాత ఎం.ఆర్.అప్పారావు ఎన్నికయ్యారు. 1955లో మద్రాసు నుండి విడిపోయిన తర్వాత గన్నవరం నియోజకవర్గం ఏర్పాటైంది.

ఇండియా వేదికతోనే దేశానికి మనుగడ

సిపిఎం గన్నవరం అభ్యర్థి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం: రానున్న రోజుల్లో దేశం మనుగడ సాగించాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారానే సాధ్యమని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీ, దానికి మద్దతు పలుకుతున్న టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని కోరారు. మండలంలోని మండలవారిగూడెంలో, ముస్తాబాదలో ఆదివారం ఇంటింటికి ప్రచార కార్యక్రమానికి నిర్వహించారు. రైతులను, కార్మికులను కలిసి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక్క అవకాశం ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత జగన్ మూడు రాజధానుల పేరుతో ఏకంగా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని చెప్పారు. రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిన బీజేపీ, వైసీపీ అభ్యర్థులు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, వారిని ప్రతిఒక్కరూ ఈ అంశంపై ప్రశ్నించాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు ఏపీకి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, విభజన హామీలు అమలు చేయకుండా అన్యాయం చేసిందన్నారు. ఇండియా కూటమి ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధించగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, బెజవాడ తాతబ్బాయి, తుల్లిమిల్లి తిరుపతయ్య, కళ్లం రాంబాబు, కోటయ్య, నాగరాజు, ఏసుదాసు పాల్గొన్నారు.

బిబి గూడెంలో వామపక్షాల ప్రచారం


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వెంకటేశ్వరరావు

ఇండియా వేదిక మద్దతు ఇచ్చిన గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఆదివారం గన్నవరం మండలం బిబి గూడెం గ్రామంలో వామపక్షాల నాయకులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. దాసరి నగర్, ఓసి కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. నిజాయితీ కలిగిన వారిని ఈ రాజకీయాల్లో ఎన్నుకోవాలని కోరారు. రైతులు కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి వెంకటేశ్వరరావుకు మద్ధతు ఇవ్వాలని విన్నవించారు. **ఉంగుటూరు :** విలువలతో కూడిన రాజకీయాలను స్వాగతించి ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించే ప్రజల మనిషి సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.జ్యోతి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని తేలప్రోలు గ్రామంలో వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించి పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించడంలో, ప్రభుత్వం భూ సేకరణ సందర్భంగా రైతులకు తగిన పరిహారం ఇప్పించాలని జరిగిన పోరాటాల్లో వెంకటేశ్వరరావు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, నాయకులు పి.పవన్‌కుమార్, శివనాగేంద్రం, మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, రాజేష్, కీర్తి, ప్రకాశరావు, గంగాధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


సిపిఎం ప్రచారం

వెలంపల్లికి ఆసిఫ్ పరామర్శ



ప్రజాశక్తి - వన్‌టౌన్ : జననేత సిఎం జగన్, సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుపై జరిగిన దాడిని పశ్చిమ ఎంఎల్‌ఎ అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఖండించారు. వెలంపల్లి శ్రీనివాసరావును ఆదివారం ఆయన నివాసంలో ఆసిఫ్, ఆకుల శ్రీనివాసరావు కలిసి పరమర్శించారు. పరామర్శించినవారిలో కేశినేని శ్వేత, వైసిపి నాయకులు ఉన్నారు.

6వ రోజు పుష్పార్చనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల, ఇంద్రకీలాద్రి వసంత నవరాత్రోత్సవంలో నిర్వహించే ప్రత్యేక పుష్పార్చనలలో భాగంగా ఆదివారం 6వ రోజున ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా కాగడా మల్లెలు, జాజులు మరువముతో అమ్మవారికి పుష్పార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ కె.ఎస్.రామరావు దంపతులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.

యాత్రికులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయ ఇఒ కెఎస్.రామారావు దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఈవో ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన యాత్రికుల సౌకర్యార్థం ప్రతిరోజూ మజ్జిగ పంపిణీలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ మజ్జిగ పంపిణీ చేశారు. దేవస్థానంలో చలువ పందిళ్ళు, కూల్ పెయింట్లు, మజ్జిగ పంపిణీ తదితర ఏర్పాట్లు చేశారు.

మంచి జరిగితేనే ఆదరించండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. పట్టణంలోని 25వ వార్డు క్రిస్టియన్ పేటలో ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి శ్రీమతి సామినేని విమలభాను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప తొక్కుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని శాసనసభ్యులు సామినేని ఉదయభాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన జగనన్నను, జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివద్ధి పదంలో నడిపిస్తున్న సామినేని ఉదయభానుని మరొకసారి గెలిపించాలని కోరారు.

వివాహానికి సాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : దళితవాడలో బంకా ఆనందరావు (లేటు), సౌభాగ్యం కుమార్తె వివాహం నిమిత్తం వైసిపి నాయకులు తానంకి రాంబాబు, మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆర్థిక సహాయం చేశారు. సౌభాగ్యం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందనీ కుటుంబం గడవడం భారమవుతున్న నేపథ్యంలో ఈ సాయం అందజేశారు. బడుగు బలహీన వర్గాలు, కడుపేదలు ఎవరున్నా సహాయం చేయడానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దల మల్లయ్య, సిరసాని ప్రకాష్, మేకల రవి లాజర్, దాస్ మేసిపాము కృష్ణ, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం సభ్యులు ఇబ్రహీం మృతి



ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : 63వ డివిజన్ సిపిఎం సభ్యులు ఎస్‌కె.ఇబ్రహీం (64) గుండెపోటుతో ఆదివారం మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఎస్‌కె ఇబ్రహీం ప్రైవేటు కంపెనీలో వర్కర్‌గా చేసేవారు. సిపిఎం పిలుపుమేరకు పార్టీలో చేరి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. ఆయనకు సిపిఎం పార్టీ నాయకులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు కె.దుర్గారావు, రాంబాబు సామిరెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

బిజెపి చర్యలతో ప్రమాదంలో రాజ్యాంగం



అజిత్ సింగ్ నగర్‌లో

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలు రూపొందించుకున్న రాజ్యాంగం ప్రమాదంలో పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రాజ్యాంగం మార్చకుండానే తూట్లు పొడుస్తున్నారన్నారు. భవిష్యత్తులో మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని నిస్సిగ్గుగా బిజెపి నేతలు ప్రకటిస్తున్నారన్నారు. ఆదానిఅంబానీలకు వత్తాసు పలుకుతూ పేదలురైతులు కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. సామాజిక న్యాయం మాటల్లోనే తప్ప చేతల్లో లోపిస్తున్నది మైనారిటీలు దళితులు బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నా యన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం ఇతర ప్రజా సంఘాల నేతలు బి.రమణరావు కె.దుర్గారావు, ఎన్.శ్రీనివాస్, రాంబాబు, విజయ, దేవి, అంబేద్కర్ విగ్రహ కమిటీ నేతలు, చక్రవర్తి అశోక్ పాల్గొన్నారు.


వన్‌టౌన్‌లో



వన్‌టౌన్ : కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీలో వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణలో భారత రాజ్యాంగ రూప శిల్పి, బహుముఖ ప్రజ్ఞావంతుడు, మాజీ కేంద్ర న్యాయ శాఖ మాత్యులు, ప్రముఖ సంస్కరణ వాది, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ భారత దేశానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. **విజయవాడ :** విజయవాడ బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

అంబేద్కర్ 133వ జయంతిలో వక్తలు

ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి పలువురు న్యాయమూర్తులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఎస్‌జె కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి సత్య వెంకట హిమబిందు, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని , 8వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి లక్ష్మీ, ఎంపి ఎమ్మెల్యే కోర్టు న్యాయమూర్తి గాయత్రి, 7వ ఎడిజె న్యాయమూర్తి, నాగేశ్వరావు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన విశిష్టమైన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగల శివరాం ప్రసాద్ (రాజా) పాల్గొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో డాక్టర్ బాబాసాహెబ్ బీమ్ రాయి రాంజీ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్ (రెవెన్యూ) బి.శ్రీనివాసరావు, కార్పొరేషన్ సిబ్బందితో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్ బి.శీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు. **విస్సన్నపేట :** స్థానిక అంబేద్కర్ సెంటర్ కూడలిలో నిర్వహించారు. బీఎస్పీ పార్టీ తిరువూరు నియోజకవర్గ అసెంబ్లీ లక్కీపోగు వందన కుమార్ పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించారు. టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. **కంచికచర్ల :** స్థానిక వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. మండలంలోని పరిటాల గ్రామంలో పంచాయతి కార్యాలయం ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ నివాళులర్పించారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ నాయకులు జుజ్జువరపు వెంకటరావు, ప్రముఖ న్యాయవాది, జగ్గయ్యపేట పట్టణ శాఖ సిపిఎం కార్యదర్శి దాసరి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు. బలుసుపాడు రోడ్డు, క్రిస్టియన్ పేట, రైతు బజార్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను స్థానిక నాయకులతో కలిసి



విస్సన్నపేటలో

పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి శ్రీరాం తాతయ్య స్వగృహంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు, శ్రీ రఘురామ్ నివాళులర్పించారు. సాయిబాబా గుడి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జగ్గయ్యపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. **జగ్గయ్యపేట:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైం స్టోన్ మైన్స్ వి ఎస్ పి టౌన్షిప్ నందు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాగ సుందరరావు సారథ్యంలో నిర్వహించారు. జగ్గయ్యపేట కోర్ట్ న్యాయమూర్తి ఎస్.శ్రావణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** వైసిపి, టిడిపి, ఎంఆర్‌పిఎస్, మాలమహానాడు, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. **మైలవరం :** స్థానిక వైసీపీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు పాత యూనియన్ బ్యాంక్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమా ల లేసి నివాళు లర్పించారు. **పెనుగంచిప్రోలు :** డౌన్ సెంటర్, తూర్పు బజార్ దళిత వాడ, పలు పార్టీల కార్యాలయాల్లో అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు అంబేద్కర్ విగ్రహం కమిటీ చైర్మన్ భోళ్ళ రవి కుమార్ పాల్గొన్నారు. **విస్సన్నపేట. :** స్థానిక వైసిపి మండల కార్యాలయంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి మండల అధ్యక్షుడు నెక్కలపు కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం డిపో ఎన్ఎమ్‌యు ఏ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీస్ ఎంసీ బోర్డ్ మెంబర్ ఎన్అనంతరాములు డిపో అధ్యక్షులు బీవీ ఆంజనేయులు, డిపో సెక్రటరీ పి శ్రీనివాసరావు, గ్యారేజ్ సెక్రటరీ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్‌లో చేరికలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కాసాల కోనయ్య, జోనల్ వైస్ చైర్మన్, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ శాశ్వత సభ్యులు వల్లపు వెంకట బాబు ఆధ్వర్యంలో ఆదివారం 11 మంది సభ్యులను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా 11 మంది నూతన సభ్యులను సంస్థలో చేర్చుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోనెల పద్మావతి, జిడుగు.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి వస్తే రాజ్యాంగానికి తూట్లు



మాట్లాడుతున్న నాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - తిరువూరు : మరొకసారి బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి మను వాద రాజ్యాం గాన్ని తీసుకొస్తుందని, ఫలితంగా దేశం మత ఉన్మాదంలో నలిగిపో తుందని సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. సిపిఎం సభ్యుల, సానుభూతిపరుల సర్వసభ్య సమావేశం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. బిజెపికి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు మద్దతుగా నిలుస్తు న్నారని చెప్పారు. ఈరెండు పార్టీలను ఈఎన్నికల్లో ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిం చాలని అయన పిలుపునిచ్చారు.

ఘటనపై అనుమానాలు

కలక్టరేట్ (కృష్ణా): జగన్‌పై రాళ్ల దాడి ఘటనలో ఎన్నో అనుమానాలున్నాయని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడికత్తి డ్రామా, గులకరాయి దాడి – కాలం చెల్లిన డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. 2019లో విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన కోడికత్తి డ్రామాకు సింగ్ నగర్ గులకరాయి దాడికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. ఎన్ని నాటకాలు ఆడినా ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నరన్నారు. ముఖ్యమంత్రికి కనీసం భద్రత ఇవ్వలేని రాష్ట్ర డీజీపీ, ఇంటెలిజెన్స్ ముఖ్య అధికారి అసమర్థత బట్టబయలు అయ్యిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపితోనే ఎస్‌టిలకు సముచిత స్థానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా బంజారాలకు (లంబాడి) ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నారని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని కోదాడ రోడ్డు బి కన్వెన్షన్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గ బంజారా (లంబాడీల) ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఆయన సతీమణి విమలభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను అట్టడుగు స్థాయి నుంచి అభివద్ధి పథంలో పయనింప చేసేందుకు అంబేద్కర్ చూపిన మార్గాన్ని అక్షరాల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాలన ద్వారా నిజం



మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

చేశారని చెప్పారు. ఎస్టీలకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి వారికి గుర్తింపుని ఇచ్చారని అన్నారు. పట్టణంలో రెండు కోట్లతో ఎస్‌టి గురుకుల పాఠశాలను అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ బద్దు నాయక్, సైదా నాయక్, పాండు నాయక్, రేడ్యా నాయక్, నాయకులు పాల్గొన్నారు.

దాడిపై డ్రామాలు : టిడిపి

జగ్గయ్యపేట: పట్టణంలోని నెట్టెం శ్రీ రఘురాం స్వగృహంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ నిన్నటి జగన్ మోహన్ రెడ్డి విజయవాడ పర్యటన సింగ్‌నగర్‌లో జరిగిన రాళ్ల దాడి సంఘటన ఎన్నో అనుమానాలకు తావిస్తుందన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు విసురుతా వుంటే ఆయన భద్రత వలయం ఏమైందన్నారు. సీఎం పర్యటన ప్రాంతానికి కరెంటు ఇవ్వని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అన్నారు. చీకట్లో జగన్ రోడ్‌షోకు అనుమతిచ్చారన్నారు. గతంలో ఎన్నికల ముందు కోడికత్తి డ్రామా ఆడారన్నారు.

సిఎంపై దాడికి నిరసనగా ఆందోళనలు



సింగ్‌నగర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన

సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా ఆదివారం వైసిపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, రోడ్డుపై బైటాయించి, పలురకాలుగా నిరసనలు తెలిపారు.

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సరనాల తిరుపతిరావు, నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. **రెడ్డిగూడెం :** ముఖ్యమంత్రి జగన్‌పై దాడికి నిరసనగా జాతీయ నాయకుల విగ్రహాల వద్ద వైసిపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జగన్‌కు వస్తున్న ఆదరణ ఓర్చులేక రాళ్లదాడి చేయడం అమానుషమన్నారు. వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బలగని తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న చంద్రబాబు నాయుడిని తరిమి కొట్టడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వైసిపి పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. సిఎం జగన్‌పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడికి నిరసనగా 44వ డివిజన్లో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు డౌన్ డౌన్ అని ముద్రించిన ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గడిచిన 40 సంవత్సరాలుగా రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు పాల్పడుతూ ముఖ్యమంత్రి స్థానానికి చేరారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి దుర్గారావు, కోటిరెడ్డి, మైలవరపు దుర్గారావు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** మండల వైసిపి అధ్యక్షుడు బొంత సాంబశివరావు ఆధ్వర్యంలో స్థానిక నేతలు కేతనకొండ గ్రామంలో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే ధైర్యం లేక ప్రతిపక్షాలు నీచ రాజకీయాలకు తెరలేపాయాయని మండిపడ్డారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జానీ, కో- ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగుల్ మీరా, ఎంపీటీసీ సభ్యులు పులి సువర్ణరాజు, డొక్కా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. **అజిత్‌సింగ్‌నగర్ :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్‌నగర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై సెంట్రల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం తెలిసిందే దాడిని నిరసిస్తూ సెంట్రల్ నియోజకవర్గ కార్పొరేటర్లు వైసిపి శ్రేణులు ఆదివారం ఆంధ్రప్రభ కాలనీలో గల వైసిపి కార్యాలయం వద్ద రోడ్‌పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దాడి ముమ్మాటికీ టిడిపి పిరికిపంద చర్య అని అన్నారు. **జగ్గయ్యపేట:** ప్రజల్లో సిఎం జగన్‌కి వస్తున్న ఆదరణ ఓర్వలేక చంద్రబాబు జగన్‌పై భౌతిక దాడులు చేయించడం సిగ్గు చేటని రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ప్రజాభిమానంతో ఎదురుకోలేని చంద్రబాబు హత్య రాజకీయాలకు పాల్పడుతున్నాడని దానికి నిదర్శనం గత రాత్రి విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడియే అందుకు నిదర్శనం అని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో నిరసన కార్యక్రమంలో సామినేని ఉదయభాను, వారి సతీమణి సామినేని విమలభాను పాల్గొన్నారు. **అవనిగడ్డ :** జగన్‌పై దాడిని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై రాళ్ల దాడికి చంద్రబాబు నాయుడు కారణమని ఆరోపించారు. సిఎంపై రాళ్లతో దాడి దుర్మార్గమైన చర్యని వైసిపి బందరు ఎంపి అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ విమర్శించారు ఆదివారం అవనిగడ్డలోని ఆయన స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



ఇబ్రహీంపట్నంలో



విలేకరులతో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

విజయవాడ అర్బన్ : ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ, ప్రజా స్పందన చూసి ఓర్వలేక దాడి చేశారని విజయవాడ తూర్పు నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ అన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన రెడ్డి పై దాడిని ఖండిస్తూ ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ నగరంలో జగన్ పై జరిగిన దాడి బాధాకరమని అన్నారు. టిడిపి నేతల సిగ్గుమాలిన చర్యలలో భాగమే రాయి దాడి అన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి నేతలకు ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు. గత ఎన్నికలలో టిడిపికి 23 సీట్లు వచ్చాయని, రానున్న ఎన్నికల్లో ఇంటికే పరిమితం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

నష్టపోయిన అగ్నికుల క్షత్రియులు : వసంత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విధానాల వల్ల అగ్నికుల క్షత్రియులు తీవ్రంగా నష్టపోయారని, ఇందులో ఎలాంటి అతిశయోక్తి లేదని మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అగ్నికుల క్షత్రియులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అనాదిగా ప్రకృతిని, నదులను నమ్ముకుని అగ్నికుల క్షత్రియులు వారి జీవనోపాధిని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది చిరు వ్యాపారాలు, ఆటోలు నడుపుకుంటూ, మరికొందరు వ్యవసాయంపై ఆధారపడి వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం అన్నవరం గ్రామంలో యర్రం రమాదేవి (32) మేనమామ కొడుకు రాంబాబుతో 10 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. మూడేళ్ల నుండి ఇద్దరి మధ్య మనస్పర్థలు వస్తుండటంతో వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అన్నవరం గ్రామ శివార్లలో శనివారం రాత్రి ఇంట్లో కనిపించకుండా పోయిన రమాదేవి ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని పొలాల్లో విగతజీవిగా కనిపించింది. రమాదేవి మృతికి భర్త రాంబాబే కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని జగ్గయ్యపేట సిఐ ఎం.జానకిరామ్, చిల్లకల్లు ఎస్ఐ వి.సతీష్ పరిశీలించారు. మతురాలి తల్లి జగదీశ్వరి ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాని బంధువులకు అప్పగించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలున్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణం



నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్‌లో ఆదివారం సింగ్‌నగర్ డివిజన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు జాకీర సుల్తానా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అందులో ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు ఉచితంగా బట్టలు పంపిణీ చేసిన సర్వీస్ యాక్టివిటీ కార్యక్రమం అద్భుతమని అన్నారు. కార్యదర్శి అవుతు అనురాధ మాట్లాడుతూ గత సంవత్సరం డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీలో మరియు కార్యవర్గ సమావేశాలను గురించి వివరించారు. కోశాధికారి నీలాపు మాధవి గత సంవత్సర జమా ఖర్చులను సభకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నింగ్ బాడీ సభ్యులు అరుమళ్ళ మోహన్ రెడ్డి మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. సింగ్ నగర్ డివిజన్ నూతన అధ్యక్షులుగా గుండె స్లీవ, కార్యదర్శిగా అవుతు మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా పళ్లెం జయప్రకాష్, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, షేక్ ఇమామ్, డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'



మాట్లాడుతున్న తాంతియా కుమారి

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ లో ఏదైనా అభివద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనేనని ఇండియా కూటమి మద్దతు తో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లావు తాంతియా కుమారి అన్నారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన సిపిఎం కార్యకర్తల సమా వేశంలో ఆమె మాట్లాడారు. దివంగత నేత కోనేరు రంగారావు ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. సిపిఎం, సిపిఐ మద్దతుతో పోటీ చేస్తున్న తన గెలుపునకు అందరూ అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకట రత్నం, సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి లక్ష్మీదాసు, తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుడికి సైకిల్ అందజేస్తున్న బుద్ధ ప్రసాద్

బుద్ధప్రసాద్‌కు మద్దతు

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండలి బుద్ధ ప్రసాద్‌కు నియోజకవర్గంలోని మాదిగలు యానాది మహానాడు నాయకులు మద్దతు తెలిపారు. ఆదివారం ఆ సంఘాలకు చెందిన నాయకులు బుద్ధ ప్రసాద్‌ను కలిసి కూటమి అభ్యర్థుల విజయానికి మాదిగలంతా కృషి చేస్తారని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లూరి బసవ మాదిగ తెలిపారు. యానాది మహానాడు రాష్ట్ర నాయకులు తిరుమల శెట్టి శ్రీను నక్క విజయబాబులు బుద్ధ ప్రసాద్‌ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వికలాంగుడైన ఓ వ్యక్తికి జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు ఆర్థిక సహాయంతో మూడు చక్రాల బండిని ఉచితంగా అందించారు.

ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - అవనిగడ్డ : జనసేన టికెట్ కోసం ఎదురుచూసి కొందరి రాజకీయ కుట్రల వల్ల సీటు దక్కక పోయినప్పటికీ నియోజకవర్గ ప్రజల హృదయాలను మాత్రం విక్కుర్తి శ్రీనివాసరావు గెలుచుకున్నారని పలువురు వక్తలు ప్రశంసించారు. అవనిగడ్డలో ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. ఇప్పుడు కాకపోయినా 2029 ఎన్నికలలోనైనా శ్రీనివాసరావుకు తప్పక టికెట్ లభిస్తుందన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మొదటిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని పెద్దల ఆహ్వానం మేరకే తాను వచ్చినట్లు చెప్పుకొచ్చారు. 25 సంవత్సరాలుగా పరోక్ష రాజకీయాలలో దివిసీమలోని వేలాది మంది యువకులకు ఉపాధి మార్గాలు చూపించినట్లు తెలిపారు. భవిష్యత్తులో తన తండ్రి పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దానిద్వారా నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల వారికి సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక వెంకటేశ్వరరావు విశ్వేశ్వరరావు ముళ్ళపూడి నాగేశ్వరరావు ఎంపిటిసి బొప్పన భాను పాల్గొన్నారు.

వామపక్షాలను గెలిపించండి : డి.వి.కృష్ణ



మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ విస్తృత సమావేశం మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్లో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణా పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజల ఆస్తుల్ని కొల్లగొట్టిన మోడీ బిజెపి కూటమిని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకై లౌకిక రాజ్యాంగ రక్షణకై నీతివంతమైన రాజకీయాల కోసం వామపక్షా, లౌకిక శక్తుల్ని గెలిపించాలని కోరారు. బ్యాంకులను మోసగించిన అవినీతి పరులకు దేశద్రో హులను ఓడించాలని అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసి ప్రజల మీద భారాలు వేసి బిజెపి మోడీ ఆదేశాలను తూచా అమలు చేస్తున్న వైసీపీని గద్దించాలి తెలిపారు. 19వ తేదీ నామినేషన్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్యబాబు 50వ డివిజన్ కార్పొరేటర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సూరిబాబు. నగర కమిటీ సభ్యులు పి.రాజు ఎస్.సుబ్బారెడ్డి,జి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ప్రచారం



ప్రచారంలో జనసేన నాయకులు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం 48వ డివిజన్ జనసేన ఇంచార్జి ఏడుంబాకుల శ్రీనివాస్ (వాసు) ఆధ్వర్యంలో మచిలీపట్నం జనసేన-టిడిపి-బిజెపి బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి బాలసౌరి మరియు అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్ర లను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు 48వ డివిజన్ ఇంచార్జి ఏడుంబాకుల శ్రీనివాస్ (వాసు), టిడిపి ఇంచార్జ్ విన్నకోట శ్రీనివాస్, బూత్ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం


ప్రజాశక్తి - పెనమలూరు : కంకిపాడులో పెనమలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. జనసైనికులకు, తెలుగుదేశం, బీజేపీ నాయకులు హాజరయ్యారు. పెనమలూరు నియోజకవర్గం సమన్వయకర్త ముప్పా రాజా మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి విజయం కోసం తన శక్తిని మించి కష్టపడతానన్నారు. మచిలీపట్నం ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి, పెనమలూరు నియోజకవర్గ ఉమ్మడి పార్టీల టీడీపీ అభ్యర్థి బోడే ప్రసాద్‌కి, జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి అమ్మిశెట్టి వాసుకి, కార్యక్రమానికి హాజరైన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.


మాట్లాడుతున్న వెలంపల్లి

అసభ్యకర పోస్టులు సరికాదు

వైసిపి సెంట్రల్ ఎంఎల్ఎ అభ్యర్థి వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిఎం జగన్‌పై దాడి నేపథ్యంలో టిడిపి అసభ్యకర పోస్టులు సరికాదని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గం తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ శనివారం సిఎం జగన్‌పై దాడి జరిగితే సోషల్ మీడియాలో టీడీపీ అసభ్యకర పోస్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కంటికి దెబ్బ తగిలితే బోండా ఉమా బ్యాచ్ అసభ్యకర పోస్టులు పెడుతున్నారని, ఎవరైనా కంటిని పొడుచుకొని ఆట్లాడతారా,సానుభూతి చూపకపోయినా పర్వాలేదు కానీ విమర్శలు చేయడం సరికాదని అన్నారు. తన కుటుంబం ఎవరికీ హాని చేయలేదని అని అన్నారు. అధికారంలో లేకుండానే టీడీపీ బరితెగిస్తుదని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో బోండా ఉమా అరాచకాలకు హద్దు ఆపు లేకుండా పోయిందని ఆయన అరాచకాలను అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చిన తర్వాత ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉంటుందని తక్షణమే ఎలక్షన్ కమిషన్ చర్య తీసుకోవాలని కోరారు.


విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

ఎస్‌విఆర్ జిఎన్‌ఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : ఇంటర్ ఫలితాల్లో మైలవరం ఎస్వీఆర్ జిఎన్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో జె.మహేష్ 470కి 463 మార్కులు, ఉమామహేశ్వర నాయక్ 428, ప్రథమ సంవత్సరం బైపిసిలో ఒరుగు కళ్యాణి 440కి 408, సెకండ్ ఇయర్ బైపిసిలో షహనాజ్ 1000కి 930, కే నీలిమ 926, శ్రావ్య 923, లిఖిత 918 మార్కులు సాధించారన్నారు. సైన్స్ విభాగంలో85 శాతం, ఆర్ట్స్ విభాగంలో 74 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎస్వీ సుధాకర్ రావు, కరెస్పాండెంట్ ఎస్వీ ఎన్ నివత్ రావు, కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థి విద్యార్థులు అభినందించారు.

అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలు ఇగ్నో సొంతం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించే విద్యాసంస్థల్లో ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) మొదటిదని ఆ సంస్థ విజయవాడ ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ డీఆర్ శర్మ అన్నారు. కెబిఎన్ కళాశాల ఇగ్నో స్టడీ సెంటర్ నూతన విద్యార్థుల ఇండక్షన్ మీటింగ్ ఆదివారం ఆ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ డీఆర్ శర్మ మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో ఇగ్నోకు ప్రత్యేక స్థానముందన్నారు. సుమారు మూడు దశాబ్దాలుగా ఇగ్నో ఉన్నత విద్యారంగ వ్యాప్తికి ఇతోధిక సేవలందిస్తుందన్నారు. డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బీ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఇగ్నో అనుసరించే బోధనా పద్ధతులు, ఇతర నిర్వహణ తదితరు అంశాల ద్వారా యూజీసి నాక్ నుంచి ఏ డబుల్‌ప్లస్ గ్రేడ్‌ను సాధించి ప్రమాణాల విషయంలో అగ్రగామిలో ఉందన్నారు. స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఎన్ సాంబశివరావు మాట్లాడారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ అసిస్టెండ్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, రీజనల్ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలను ఓడించాలి

ఇండియా వేదిక సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు



మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ప్రజలను మోసం చేస్తున్న బిజెపి మోడీ, టిడిపి, వైసిపి ప్రభుత్వాలను ఓడించాలని సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు అన్నారు. ఆదివారం విజయవాడ సెంట్రల్ సిటీ సింగ్‌నగర్ కృష్ణ హోటల్ సెంటర్‌లోని ఎంబి భవన్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడారు. విజయవాడ అభివృద్ధి ఏమి చేశారో టిడిపి, వైసిపి ఎమ్మెల్యేలు ప్రజలకు చెపాల్పన్నారు. అభివృద్ధి ఏమీ లేకపోయినా ఇంటిపన్ను, చెత్తపన్ను మాత్రం ప్రజల నుండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదవాడికి తాగేందుకు మంచినీళ్లు కూడా ఇవ్వలేని ప్రభుత్వాన్ని టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలపడం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వం వాలంటీర్లకు కుక్కర్లు పంచటం, కార్యకర్తలకు డబ్బులు పంచటం, టిడిపి, జనసేన పార్టీలు డబ్బులు విపరీతంగా పంచడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజాసేవ చేసే నాయకులే లేరని విజయవాడ అభివృద్ధి చేసి చూపించాలంటే కమ్యూనిస్టు పార్టీలు అభ్యర్థులు అసెంబ్లీకి పంపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల తరపున మాట్లాడే నాయకులు అసెంబ్లీలో గొంతు ఎత్తి మాట్లాడతారని ప్రజల సమస్యలను తీర్చడానికి మార్గం సులువవుతుందని ప్రజలంతా సిపిఎంకు మద్దతు తెలపాలని కోరారు. మధురానగర్ స్మార్ట్ మీటర్లు పెట్టకుండా అడ్డుకుంది సిపిఎం మాత్రమే అని గుర్తు చేశారు. నీతి నిజాయితీగా పనిచేసే కమ్యూనిస్టులకు మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. ప్రజల అమూల్యమైన ఓటు సిపిఎంకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, అధ్యక్షులు కె.దుర్గారావు సిపిఎం నాయకులు నజీముద్దీన్ సిఐటియు నాయకులు పాత్రుడు, ఎంప్లాయ్ ఏసు బిఎస్ఎన్ మూర్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు సత్కారం



జగ్గయ్యపేట: జగ్గయ్యపేట జూనియర్ కాలేజ్ (జేఆర్‌సి) ఈ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, పట్టణ స్థాయిలో అన్ని గ్రూప్‌లలో మొదటిర్యాంక్‌ను సాధించి ప్రతిభ కనపరిచారని కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను పసిడి పతకాలతో సత్కరించారు. బైపీసీలో టౌన్ ఫస్ట్ సాధించిన ఆకాంక్ష 988/1000, ఎంపీసీలో టౌన్ ఫస్ట్ సాధించిన షేక్ ఆఫ్రిన్ 987/1000 ఎంఇసిలో టౌన్ ఫస్ట్ సాధించిన బి.శ్రావణ భార్గవ్ 966/1000 సిఇసిలో టౌన్ ఫస్ట్ సాధించిన షేక్ రేష్మ, షేక్ సల్మాలకు బంగారు పతకాలను, మెమోంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు సెక్రటరీ, కరస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, ప్రెసిడెంట్ కొత్తమాసు మల్లికార్జునరావు, సభ్యులు అప్పన ఉదయభాస్కర్ పాల్గొన్నారు. 2024 జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి టౌన్‌ఫస్ట్ సిహెచ్.కవిత 464/470 బైపిసి టౌన్ ఫస్ట్ ఎస్ శ్రావణి 429/470బీ ఎంఇసి టౌన్‌ఫస్ట్ వై.జెస్సికా 426/470 సిఇసి కాలేజ్ టాపర్ వై.మేఘనా, విజయరాజ్ 466/500బీ ప్రతిభ కనపరిచారు .సీనియర్ ఇంటర్లో బైపీసీ టౌన్ ఫస్ట్ టీ.వీ.ఎస్ కృష్ణ సౌమ్య 986/1000బీ ఎంపీసీ టౌన్ సెకండ్ జి.సంస్కృతి 984/1000, పి.కీర్తి 984/1000 పి.కృష్ణ చేతన్ 984/1000 సీనియర్ ఎంఇసి టౌన్ ఫస్ట్ పి.నరేంద్ర 926/1000 సీనియర్ సిఇసి కాలేజ్ టాపర్ ఎస్.రామాంజనేయులు 905/1000బీ వీరందరినీ వారి తల్లిదండ్రులతో సహా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి డిగ్రీ కళాశాల సెమిస్టర్ లలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులను, లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ స్టేట్ ర్యాంకర్స్‌ను, టౌన్‌ఫస్ట్ సాధించిన విద్యార్థులను, అమ్మాని కళాశాలలో కాలేజీ టాపర్స్‌కు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రతినిధులు జె అబ్బులు, కేఎన్ రమేష్, జే తిరుపతిరావు, సుధీర్, వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

రేపు మాగ్నోవా మెగా ఈవెంట్



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో ఆల్‌రౌండర్ నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా మాగ్నోవా-2కె24 మెగా ఈవెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పర్వతనేని బ్రహ్మయ్య సిద్దార్ధ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. ఈ విషయమై ఆదివారం ఉదయం కళాశాలలోని సెమినార్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాగ్నోవా-2కె24 మెగా ఈవెంట్ బ్రోచర్‌ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేకా రమేష్ మాట్లాడుతూ, గడచిన రెండు దశాబ్దాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో గడచిన నిర్వహిస్తున్న మాగ్నోవా ఈవెంట్‌ను ఈ నెల 16న (మంగళవారం) ఉదయం నుంచి సాయంత్రం వరకు సిద్ధార్థ ఆడిటోరియంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈవెంట్‌కు రాష్ట్రవ్యాప్తంగా 30 కళాశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు హాజరై పలు అంశాల్లో తమ ప్రతిభను చాటుతూ పోటీ పడతారని పేర్కొన్నారు. ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా కెనరా బ్యాంక్ విజయవాడ జనరల్ మేనేజర్ పి.రవివర్మ హాజరవుతారని తెలిపారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి కె.వి.రమేష్ చంద్ర మాట్లాడుతూ, మాగ్నోవా ఈవెంట్‌లో భాగంగా అబౌట్ కాలేజ్, సమ్స్ మాగ్నోవా, మాస్టర్ మైండ్స్ (యంగ్‌మేనేజర్), బిజ్‌బ్లాస్ట్ (బిజినెస్ ప్లాన్), బిజినెస్ బ్రెయిన్ బాటిల్(బి క్విజ్), మార్కెట్ మేకర్స్, మిస్టర్ అండ్ మిస్ మాగ్నోవా, ఐపీఎల్ ఆక్షన్, నెల్స్ రీల్ ఇట్(రీల్ మేకర్) వంటి 9 అంశాల్లో విద్యార్థుల మధ్య పోటీలు జరుగుతాయన్నారు. బ్రోచర్ ఆవిష్కరణలో కశాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల, ఈవెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కె.విజయ్, డాక్టర్ కె.శ్రీనివాసులు, పి.కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ఆత్మీయ కలయిక



ప్రజాశక్తి - కంచికచర్ల : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు పనిచేయాలని విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని చిన్ని పిలుపునిచ్చారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుదే రంగారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు బండ్లమూడి చౌదరయ్య, తాటుకూరు గంగాధరరావు, వైసిపి నాయకులు గుదే బుజ్జి, వెంకటేశ్వరరావు తదితరులు టీడిపి లోకి చేరారు. వారంతా మండల టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్‌ను విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయన సాదరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు గోగినేని అమరనాధ్ తదితరుల పాల్గొన్నారు..



ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో రైతు రాయల నాగేశ్వరరావుకు చెందిన ట్రాక్టర్ షార్ట్ సర్క్యూట్ అయి దగ్ధమైంది. మొక్కజొన్న పంట కల్లం వద్ద ట్రాక్టర్‌ను స్టార్ట్ చేసే క్రమంలో షార్ట్ సర్క్యూట్ అయ్యి నిప్పురవ్వలు కింద ఉన్న చెత్తమీద పడటంతో మంటలు ఎగసి ట్రాక్టర్‌కు అంటుకున్నారు. దీంతో ట్రాక్టర్ అక్కడికక్కడే దగ్ధమైంది. అసలే పంట సాగులోనే నష్టాలు, పై పెచ్చు ఈ ట్రాక్టర్ సుమారు రూ. 3.5 లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - గన్నవరం: ఈ నెల 15న గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహిస్తామని అన్నారు. విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు,కష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వజ్రయ్య తీరుపై అసహనం

ప్రజాశక్తి - వీరులపాడు : నందిగామ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంద వజ్రయ్యకు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల అభ్యర్థిగా ప్రకటించి వారం రోజులైనా వజ్రయ్య ఎన్నికల ప్రచారం ప్రారంభించకపోవడంతో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంద వజ్రయ్యను తొలగించాలని కోరుతూ నందిగామ కార్యకర్తలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు.

విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి విస్సన్నపేట : విసన్నపేట మండలం విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం స్థానిక కమ్మ సేవా సమితి కళ్యాణమండపంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరువూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కులం అనేది ఏది ఉండదని చేసే వత్తి మాత్రమే ఉంటుందని ప్రతి ఒక్కరూ వారు చేయు వత్తిపై నైపుణ్యత సంపాదించుకుంటే వారికి జీవితంలో అభివద్ధి శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. సమాజా మనుగడకి మూలకారకులు విశ్వబ్రాహ్మణులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మట్ట వేణు జిల్లా నాయకులు శ్రీనివాసరావు మండల నాయకులు పాల్గొన్నారు.